GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 292 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : జూన్-12-2024 | పేజీలు : 3

శ్రీవారి దర్శనానికి 15 గంటల సమయం

టి మీడియా, జూన్ 11,తిరుమల :
కొండపై మంగళవారం భక్తుల రద్దీ కొనసాగుతోంది. తిరుపతి వెంకన్నను దర్శించుకునేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్టుమెంట్లు భక్తులలో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. ఇక, సోమవారం శ్రీవారిని 78,064 మంది భక్తులు దర్శించుకోగా, 33,869 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.70 కోట్లు వచ్చినట్లు టిటిడి అధికారులు వెల్లడించారు.



నేడు చంద్రబాబు ప్రమాణస్వీకారం

- ఎయిర్‌పోర్ట్ సమీపంలోని 11 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు
- పవన్ కళ్యాణ్‌కు కీలకమైన శాఖ
- ప్రధాని, బీజేపీ అగ్రనేతలు, సీఎంలు హాజరయ్యే అవకాశం
- ట్రాఫిక్ ఆంక్షలు

టి మీడియా, జూన్ 11, విజయవాడ:
కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరే తంతు పూర్తయింది. వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైంది. దేశ ప్రధానిగా నరేంద్రమోదీ సహా 72 మంది ఎంపీలు కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వంతు. ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరే సమయం ఆసన్నమైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేసారు. జూన్ 12న ఉదయం 11గంటల 27 నిముషాలకు చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ సహా బీజేపీ అగ్రనేతలు, ఇతర రాష్ట్రాల సీఎంలు హాజరయ్యే అవకాశం ఉంది. టూర్ ప్రోగ్రాం ప్రకారం ప్రధాని ఉదయం 8.20 గం.లకు ఢిల్లీ నుంచి విమానంలో బయలుదేరి ఉ.10.40.గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారన్నారు. ఉ.10.55 గం.లకు అక్కడ సమీపంలోని ఐటి పార్కు ప్రాంగణానికి చేరుకుని ఉ.11గం.ల నుంచి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 12.40 గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుని 12.45 గం.లకు విమానంలో భువనేశ్వర్ వెళ్లనున్నారు కేసరపల్లి దగ్గర ప్రమాణస్వీకార కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి యి. ఎయిర్‌పోర్ట్ సమీపంలోని 11 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు చేసారు. ఐదుగురు ఐఏఎస్ అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.

ఏపీ మంత్రివర్గ కూర్పుపై చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ఢిల్లీ నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకున్న చంద్రబాబు.. పూర్తిస్థాయి కేబినెట్ ఉండేలా కసరత్తు చేస్తున్నారు. కేబినెట్ కూర్పుపై ఇప్పటికే పవన్‌తో పాటు బీజేపీ నేతలతోనూ చర్చించారు. సామాజిక సమీకరణాలు, సీనియర్లు, మహిళలతో పాటు పార్టీకి నిబద్ధతగా పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారిలోనూ పలువురికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భారీగా ఎమ్మెల్యేలు గెలవడంతో కేబినెట్ కూర్పు కత్తిమీద సాములా మారింది. ఈ నేపథ్యంలో కూటమి కట్టడానికి, కూటమి విజయానికి పవన్ కల్యాణే కారణమని చెబుతున్న చంద్రబాబు.. ఆయనకు ఏ పదవి ఇస్తారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది.అయితే టీడీపీ వర్గాల్లో జరగుతున్న చర్చ ప్రకారం పవన్‌కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు కీలక మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. ఒకవైపు చేతిలో పలు సినిమాలు.. మరోవైపు ప్రజలకు ఇచ్చిన హామీలతో.. పవన్ కళ్యాణ్ కొత్తగా కొలువుదీరే మంత్రివర్గంలో చేరాలా.? వద్దా.? అనే డైలమాలో ఉన్నట్టు చర్చ జరుగుతోంది. ఆయన జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దీనిపై క్లారిటీ ఇచ్చారు. తాను ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వంలో చేరేందుకు సుముఖతను వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆ ఛానల్ స్క్రోలింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రి పదవిని జనసేనాని ఆశిస్తున్నట్టు వచ్చింది. మరోవైపు పవన్ కళ్యాణ్‌కు దాదాపుగా డిప్యూటీ సీఎం పదవి ఖరారైనట్టు టీడీపీ రాజకీయ వర్గాల్లో ఓ టాక్ నడుస్తోంది. అలాగే పవన్ కళ్యాణ్‌కు కీలకమైన శాఖలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని.. వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలు, పంచాయితీలకు సరిగ్గా నిధులు కూడా కేటాయించలేదని చంద్రబాబు, పవన్ పలుసార్లు చెబుతూ వచ్చారు. దీంతో హోంశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు పవన్ కళ్యాణ్‌కి ఇచ్చే ఛాన్స్ ఉన్నట్టు టీడీపీ, జనసేన వర్గాల్లో టాక్ నడుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే సస్పెన్స్‌కు తెరపడుతుంది.

ట్రాఫిక్ ఆంక్షలు

ప్రమాణ స్వీకారం నేపథ్యంలో బుధవారం విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. విజయవాడ నగరం నుంచి గన్నవరం వెళ్లే వాహనాలను పోలీసులు మళ్లించనున్నారు. విజయవాడ రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి వెళ్లే వాహనాలతో పాటు.. అంబులెన్స్, అత్యవసర ఆరోగ్య చికిత్స వాహనాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. అలాగే గన్నవరం వెళ్ళే ఇతర వాహనాలు అన్నిటినీ నిలిపి వేయనున్నారు. కేవలం పాసులు ఉన్న వారికే అనుమతి ఇవ్వనున్నారు. ఇక విజయవాడలో సాధారణ వాహనలు కూడా మళ్లించనున్నారు. విజయవాడ నుంచి ఏలూరు, విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలకు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బెంజ్ సర్కిల్ నుంచి కంకిపాడు-పామర్రు-హనుమాన్ జంక్షన్-ఏలూరు వైపు మళ్లిస్తారు. అలాగే.. వియవాడ వెలుపల ట్రాన్స్ పోర్టు వాహనాలను మళ్లించనున్నారు. విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు హనుమాన్ జంక్షన్ వద్ద నుంచి నూజివీడు జి. కొండూరు ఇబ్రహింపట్నం మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది. విశాఖ నుంచి చెన్నై వెళ్లే వాహనాలు హనుమాన్ జంక్షన్ వద్ద నుండి గుడివాడ, పామర్రు, అవనిగడ్డ, పెనుముడి వారధి, రేపల్లె, బాపట్ల, త్రోవగుంట, ఒంగోలు మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు మేదరపెట్ల, అద్దంకి, నరసరావుపేట, పిడుగురాళ్ళ, మిర్యాలగూడెం, నల్గొండ నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఇక హైదరాబాద్ నుంచి గుంటూరు వెళ్లు వాహనాలు నల్గొండ, మిర్యాలగూడెం, దాచేపల్లి, పిడుగురాళ్ళ, నరసరావుపేట, అద్దంకి, మేదరమెట్ల నుండి మళ్లించనున్నారు. విజయవాడ ఏలూరుకు వెళ్లే ఆర్టీసీ బస్సులను పి ఎన్ బిఎస్ నుంచి ఓల్డ్ పిసిఆర్ జంక్షన్, ఏలూరు రోడ్, హోటల్ స్వర్ణ పాలెస్, చుట్టుగుంటగుణదల , రామవరప్పాడు రింగ్, ఇన్నర్ రింగ్ రోడ్, నున్న బైపాస్, నూజివీడు, హనుమాన్ జంక్షన్, ఏలూరు వైపుకు మళ్లించనున్నారు.

సచివాలయానికి దూరంగా సీఎం రేవంత్

వారం రోజుల క్రితమే మార్పులు

టి మీడియా, జూన్ 11, హైదరాబాద్:
ప్రభుత్వ కార్యక్రమాలకు సంబందించి కోద్ది రోజులగా చాల ఇంట్రెస్టింగ్ విషయాలు కనిపిస్తున్నాయి. గత కోద్ది రోజులుగా సీఎం రేవంత్ సచివాలయానికి దూరంగా ఉండటం ఇప్పుడు హట్ టాఫిక్ గా మారుతుంది. సచివాలయం నుండి కాకుండా ముఖ్యమైన రీవ్యూలు పోలిస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి చేయడం ఇప్పుడు రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. దీనికి ప్రధాన కారణం సచివాలయంలో వాస్తు మార్పులేనా..? అందుకే సీఎం మరో అల్టార్నేటివ్ ను ఆలోచించారా..? అవునా అంటే తాజ ఉదహరణలు అవుననే అనిపిస్తున్నాయి. అసలు తెలంగాణ సచివాలయంలో ఏం జరుగుతుంది.

వారం రోజుల క్రితమే మార్పులు

వారం రోజుల క్రితమే తెలంగాణ సచివాలయంలో మార్పులు, చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా సీఎం కాన్వాయ్ ఎంట్రీ ప్రధాన ద్వారాన్ని మార్చబోతు న్నారని ప్రచారం జరుగుతుంది. ఇకపై సచివాలయం వెస్ట్ గేట్ (పశ్చిమ) నుంచి కాన్వాయ్‌కు ఎంట్రీ ఉండనుందట. ఈస్ట్ గేట్ నుంచి సీఎం కాన్వాయ్ బయటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఐఏఎస్, ఐపీఎస్.. ఇతర అధికారులు మాత్రం ఈస్ట్ గేటు నుంచి ఎంట్రీ ఉంటుందని తెలుస్తోంది. దీనిలో బాగాంగానే సచివాలయ సింహ ద్వారం అయిన ముందు గేటును మూసివేసారు అధికారులు. రేవంత్ సీఎం అయ్యాక తనదైన శైలిలో మార్పులు, చేర్పులకు శ్రీకారం చుడుతున్నారు. తొలుత పీసీసీ అధ్యక్ష పదవి వచ్చాక వాస్తుకు తగినట్లుగా గాంధీ భవన్‌లో మార్పులు చేసిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది.

కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి సమీక్షలు

ఈ విషయం బయటకి వచ్చినప్పటి నుండి పలు సంఘటనలు దీనికి బలం చేకూర్చుతున్నాయి.. సీఎం గత కోద్ది రోజులుగా ముఖ్యమైన సమీక్షలు బంజారహిల్స్ లోని ఇంటిగ్రేటేడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిర్వహిస్తున్నారు. దీనిలో భాగాంగనే గత కోద్ది రోజులుగా ముఖ్యమైన మీటింగ్ లు మినహ సమీక్ష సమావేశాలు సిఎం నివాసం నుండి లేదా, ఐసిసిసి నుండి చేస్తున్నారు.ఇక ఈ రోజు సైతం సీఎం మంత్రులు హాజరయిన రేండు రీవ్యూలను ఐసిసిసి నుండే చేసారు. ఇక మామూలుగా డిజస్టార్ మెనేజ్మెంట్, వర్షాలు వరదాలపై సమీక్ష అంటే ఐసిసిసి అంటే ఒకే కాని ఇప్పుడు వ్యవసాయ శాఖ, సహకార శాఖ రీవ్యూ కూడ అక్కడి నుండే నిర్వహించడంతో కోన్ని వాదనలకు బలం చేకూరు తున్నాయి. ఇక బయట మార్పులాగానే సచివాలయం లోపల కూడ కోన్ని మార్పులు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. నిజానికి సచివాలయం చాల ఇరుక్కుగా, ఇబ్బంది కరంగా ఉంది అని మొదటి నుండి మంత్రులు, అధికారులకు ఓపినియన్ ఉంది. దీంతో ఇప్పుడు దానికి తోడు రీవ్యూ చేయలంటే ఇక్కడ అనుకూలంగా లేదు అనే ప్రచారం జరుగుతుంది. దీంతో పాటుగా సీఎం చాంబర్ లో పలు మార్పులు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ వాడినే చాంబర్లనే ప్రస్తుత ముఖ్యమంత్రి, మంత్రులు వాడుతున్నారు. దీంతో వాటిలో ఉన్న ఇబ్బందులు, వాస్తు విషయంలో కూడ కోన్ని మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంద సోమవారం ఒక రీవ్యూ జరిగిన తర్వాత ఓ కార్యక్రమంలో పాల్గోనడానికి రవీంద్ర బారతి వరకు వచ్చిన సీఎం సచివాలయానికి కాకుండా మళ్లి తిరిగి ఐసిసిసి కి వెళ్లి అక్కడే వ్యవసాయం పై రీవ్యూ నిర్వహించారు. దీంతో ఈ వాదనకు బలం చేకూరుతుంది. మొత్తానికి సీఎం సచివాలయం కాకుండా ఇతర ప్లేసెస్ లో రీవ్యూ నిర్వహించడం ఇప్పుడు కోత్త ప్రచారాలకు తెరతీసినట్లు అయింది. దీనిపై సీఎంవో ఎలా స్పందిచి, ఏం సమాదానం చేపుతారో చూడాలి.

దాచిన ల్యాండ్ క్రూజర్లు త్వరలో రాక

- మంత్రులకు కేటాయింపు
- తేల్చి చెప్పిన రేవంత్ సర్కార్

టీ మీడియా, జూన్ 11,హైదరాబాద్: తెలంగాణ మంత్రులకు త్వరలో ల్యాండ్ క్రూజర్ వాహనాలు రానున్నాయి. అయితే ఈ వాహనాల కొనుగోలుకు సంబంధించి గత కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో రకరకాల ట్రోలింగ్‌లు చేస్తున్నారు. అసలు డబ్బులు లేవు అని చెప్తున్న రాష్ట్ర సర్కార్ ఖరీదైన ల్యాండ్ యూజర్ వాహనాలను ఎలా కొనుగోలు చేస్తోందంటూ ప్రశ్నల వర్షం కురిపించారు నెటిజన్లు. వీరందరంకీ షాక్ ఇస్తూ, వాహనాల కొనుగోలుకు సంబంధించి కాంగ్రెస్ సర్కార్ క్లారిటీ ఇచ్చింది. అసలు ఈ వాహనాలను కొత్తగా కొనుగోలు చేసినవి కాదంటూ రేవంత్ సర్కార్ తేల్చి చెప్పింది. వీటిని గత ప్రభుత్వ హయాంలోనే 22 వాహనాలను కొనుగోలు చేసి సంవత్సరం పాటు విజయవాడలో దాచి పెట్టిందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తుంది. ఒక్కొక్క వాహనానికి మూడు కోట్ల రూపాయలు చెల్లించి గతి ప్రభుత్వ హయాంలోనే 22 వాహనాలను కొనుగోలు చేశారు. 22 ల్యాండ్ క్రూజర్ వాహనాలను కొనుగోలు చేసి వాటిని చాలా కాలం పాటు విజయవాడలోనే ఉంచారు. ఇలాంటి క్రూజ్ వాహనాలకు బుల్లెట్ ప్రూఫ్ కోసం ఏడాది పాటు సమయం తీసుకున్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అనుకున్న గత ప్రభుత్వం వీటికి బుల్లెట్ ప్రూఫ్ జోడించారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వీటిని వాడాలని నిర్ణయించుకున్నారు. కానీ పరిస్థితులు అనుకూలించక కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. దీంతో ఇప్పుడు ఇదే వాహనాలను తెలంగాణ మంత్రులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎలాంటి వాహనాల కొనుగోలను చేపట్టలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఖరీదైన ల్యాండ్ క్రూజ్ వాహనాలు మొత్తం గత ప్రభుత్వ హయాంలోనే కొనుగోలు చేసి వాటిని విజయవాడలో పెట్టారని క్లారిటీ ఇచ్చింది. గతంలో ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సైతం స్పందించారు. తను అధికారంలోకి వచ్చిన పది రోజులకే అధికారులు తన దృష్టికి ఈ విషయాన్ని తీసుకొచ్చినట్టు రేవంత్ తెలిపాడు. సీఎం రేవంత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన పాత వాహనాలని రిపేర్ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆ సమయంలోనే గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ఈ 22 ల్యాండ్ క్రూజర్ వాహనాల గురించి తనకు తెలిసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ఇదే వాహనాలను తెలంగాణ మంత్రులకు ఇవ్వనున్నారు.అయితే ఈ విషయం తెలియక సోషల్ మీడియాలో పలువురు కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ వాహనాలను కొనుగోలు చేసినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ సర్కార్ మండిపడింది. ఓ వైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్న ఇలాంటి వాహనాలను కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు నెటిజన్లు. ఈ ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. 22 వాహనాలకు గాను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదివరకే దాదాపు 70 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు స్పష్టం చేసింది.

మాజీ సిఎం కేసీఆర్‌కి నోటీసులు

టి మీడియా, జూన్ 11, హైదరాబాద్ :
యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంతో పాటు ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై నిర్ణయాల్లో భాగస్వాములైన ప్రస్తుత, మాజీ అధికారులను జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ గతకొద్ది రోజులుగా విచారిస్తోంది. దీనిలో భాగంగా ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో తాజాగా మాజీ సీఎం కేసీఆర్‌కి నోటీసులు జారీ అయ్యాయి. కేసీఆర్‌కి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నోటీసులు పంపారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. ఈ నెల 30వ తేదీలోపు వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా, కేసీఆర్ జులై 30 వరకు సమయం కోరారు.

కమిట్మెంట్తో పని చేయండి

- ప్రజల మన్నలను పొందండి
- ట్రైనీ ఐఏఎస్ అధికారులతో డిప్యూటీ సీఎం

టీ మీడియా, జూన్ 11, హైదరాబాద్ :
కమిట్మెంట్ తో పనిచేసి ప్రజల మన్నలను పొందాలని శిక్షణలో ఉన్న 2023 బ్యాచ్ కి చెందిన ఐఏఎస్ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హిత బోధ చేశారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని మర్యాద పూర్వకంగా 2023 బ్యాచ్ ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు కలిశారు. డైరెక్టర్ జనరల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టు స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ శశాంక్ గోయల్ ఐఏఎస్, ట్రైనీ ఐఏఎస్ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి కి పరిచయం చేశారు. శిక్షణలో ఉన్న అధికారులకు కేటాయించిన జిల్లాలు, గత ఎన్నికల్లో వారు నిర్వహించిన విధుల గురించి డిప్యూటీ సీఎంకు ఆయన వివరించారు. భగవంతుడు ప్రజలకు చేసేందుకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకోవడం వల్లనే చేసే ఉద్యోగానికి సంతృప్తి దొరుకుతుందని డిప్యూటీ సీఎం వారితో అన్నారు. శిక్షణలో ఉన్న సమయంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి లోతుగా అధ్యయనం చేయడం వల్ల ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం తెలుసుకున్న అంశాలను పరిగణలోకి తీసుకొని పరిపాలనలో తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజా సమస్యలు పరిష్కరించడం సులువు అవుతుందన్నారు. భౌగోళికంగా, వాతావరణం విషయంలో తెలంగాణ రాష్ట్రం చాలా బాగుంటుంది అని, ప్రజల సహకారం కూడా మంచిగా లభిస్తుందన్నారు. శిక్షణ కాలంలో ట్రైనీ ఐఏఎస్ అధికారులు నిర్వహించిన విధులు, వారు చేసిన అధ్యయనం గురించి డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్ ఐఏఎస్, కోర్సు డైరెక్టర్ డాక్టర్ ఉషారాణి, నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పెద్ద బోయిన, తదితరులు ఉన్నారు.

దేశాన్ని కుదిపేస్తున్న అజ్మీర్ లైంగిక దాడి కేసు..

మిగతా 3 లో

ఆస్తి కోసం ఆగిపోయిన అంత్యక్రియలు

మిగతా 3 లో

బాధ్యతలు స్వీకరించిన మంత్రులు

టి మీడియా, జూన్ 11,న్యూఢిల్లీ :

మోడీ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టారు. ఈసారి మోడీ తన ప్రభుత్వంలో మిత్రపక్ష పార్టీలైన టిడిపి, జెడియు, జెడిఎస్ వంటి పలు మిత్రపక్ష పార్టీలకు కేబినెట్ మంత్రి పదవులను కట్టబెట్టారు. ఆదివారం ప్రధాని మోడీతోపాటు, పలువురు కేబినెట్ మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం మంత్రులకు ఏ శాఖ కేటాయించింది వెల్లడించారు. ఈ నేపథ్యంలో వారికి కేటాయించిన శాఖలకు సంబంధించి మంగళవారం ఉదయం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లో వరుసగా రెండోసారి ఎస్. జై శంకర్ విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.రైల్వే, ఐటీ, సమాచార, ప్రసారాల శాఖామంత్రిగా ఢిల్లీ రైల్ భవన్‌లో అశ్వినీ వైష్ణవ్ బాధ్యతలు తీసుకున్నారు.కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖామంత్రిగా భూపేంద్ర యాదవ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక ఈ శాఖా సహాయ మంత్రిగా కీర్తివర్ధన్ కూడా బాధ్యతలు స్వీకరించారు.జౌళీ పరిశ్రమ శాఖామంత్రిగా గిరిరాజ్ సింగ్ తీసుకున్నారు. ఆయనతోపాటు టెక్స్‌టైల్స్ మంత్రిత్వశాఖ సహాయమంత్రిగా పబిత్రా మార్గెరిటా బాధ్యతలు చేపట్టారు.గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖామంత్రిగా మనోహర్‌లాల్ ఖట్టర్ ఈరోజులు బాధ్యతలు చేపట్టారు.పెట్రోలియం, సహజవాయువు, పర్యాటక శాఖా సహాయమంత్రిగా సురేశ్ గోపీ బాధ్యతలు స్వీకరించారు.



అర్జీలు స్వీకరించిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల, మంత్రి సీతక్క

టీ మీడియా, జూన్ 11, వనపర్తి బ్యూరో :

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు,ప్రజావాణి ఇంచార్జీ జిల్లెల చిన్నారెడ్డి , పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తో పాటు నోడల్ అధికారి దివ్యతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ డ్రైవర్ కమ్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలల్లో పెరిగినందున ప్యాకేజీ పెంచాలని కోరారు.అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 219 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 54, హౌం శాఖకు సంబంధించి 52, హౌసింగ్ శాఖకు సంబంధించి 44, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 46, ఇతర శాఖలకు సంబంధించి 287 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు శ్రీమతి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించడం తో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

చంద్రబాబు కాన్వాయ్ వెంట మహిళ పరుగులు

- కారు ఆపి మాట్లాడిన చంద్రబాబు

టి మీడియా, జూన్ 11, విజయవాడ :

కూటమి ఎమ్మెల్యేల సమావేశానికి వచ్చిన చంద్రబాబు నాయుడుని చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు దారి పొడవునా స్వాగతం పలికారు. ఎ కన్వెన్షన్‌లో కూటమి సమావేశం అనంతరం ఉండవల్లి ప్రయాణమైన చంద్రబాబును చూసేందుకు మదనపల్లికి చెందిన ఓ మహిళ కాన్వాయ్ వెంట పరుగులు పెట్టింది. ఆ మహిళను కారు లోంచి చూసిన చంద్రబాబు వెంటనే కాన్వాయ్ ను ఆపి.. ఆ మహిళను దగ్గరకు పిలిచి మాట్లాడారు. తనది మదనపల్లి అని తన పేరు నందిని అని చెప్పిన ఆ మహిళ చంద్రబాబుపై అభిమానంతో చూడడానికి వచ్చాను అని చెప్పింది. సెక్యూరిటీని వారించి ఆమె వివరాలు తెలుసుకున్నారు. మా కష్టం ఫలించి.. మా కోరిక మేరకు మీరు సిఎం అయ్యారు సార్.. ఒక్క సారి మీ కాళ్లు మొక్కుతాను అంటూ ఆ మహిళ అనగా.. చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఆమెతో ఫోటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడడాలని వచ్చాను అని నందిని చెప్పగా.. ముందు ఆసుపత్రికి వెళ్లు అంటూ సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో తెలుసుకుని.. అవసరమైన వైద్యం సాయం చేయాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.

చెరువును పరిశీలించిన ప్రభుత్వ విప్

టీ మీడియా,జూన్ 11,ధర్మారం:

మండలం కొత్తపల్లి గ్రామంలోని మ్యాదరి కండి ని మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పత్తిపాక రిజర్వాయర్ కి అనుసంధానంగా ఉన్న మ్యాదరి కండి చెరువు ను ఇరిగేషన్, అధికారులతో రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని ఈ మ్యాదరి కండికి గత ప్రభుత్వంలో 16 కోట్లు మంజూరు చేయడం జరిగిందని,6 కోట్ల రూపాయల మేరకు పనులు పూర్తి చేయడం జరిగిందని,మ్యాదరి కండి చెరువు ద్వార వచ్చే సాగునీరు దాదాపు 185 నుండి 200 ఎకరాల వరకు సాగు నీరు రైతులకు అందుతుందని,దీని విషయంలో ఇర్రేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని కలిసి ధర్మపురి నియోజక వర్గ ప్రాంత సాగు,త్రాగు నీరు విషయం గురించి చర్చించడం జరిగిందనీ,వారు కూడా సానుకూలంగా స్పందించి ధర్మపురి నియోజకవర్గ ప్రాంతంలో సాగు,త్రాగు నీరు అందించే విషయంలో ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని,గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల తలాపున గోదావరి ఉన్న,మేడారం రిజర్వాయర్ ఉన్న ఈ ప్రాంత రైతాంగానికి సాగు,త్రాగు నీరు అందలేదని,పత్తిపాక రిజర్వాయర్ కాలువ మరియు మ్యాదరి కండి చెరువు లకు సంబందించిన మిగులు నిధుల విడుదల గురించి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసి వారికి వివరిస్తామని, పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు విషయంలో కూడా తన వంతు కృషి చేసి వెల్గటూర్,ధర్మారం ఎండపల్లి మండల రైతాంగానికి సాగు నీరు అందిస్తామని,అదే విధంగా రోళ్ల వాగును కూడా త్వరలోనే పూర్తి చేసి ధర్మపురి రైతాంగానికి కూడా సాగు నీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోగాల తిరుపతి,కాడే సూర్యనారాయణ,కొత్త నర్సింహులు,కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు రెవెన్యూ ఇర్రేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ గవర్నర్‌ను కలిసిన కూటమి నేతలు

టి మీడియా, జూన్ 11, విజయవాడ :

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఏర్పాటు కోసం కూటమి నేతలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిశారు. ఎన్డీయే కూటమి శాసనసభా పక్ష సమావేశం ముగిశాక నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేల తరఫున సభానాయకుడిగా టీడీపీ అధినేత, కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడును ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు గవర్నర్ కు 164 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సంఖ్యా బలం తమకు ఉందని.. ప్రభుత్వ ఏర్పాటునకు ఆహ్వానించాలని ఈ సందర్భంగా వాళ్లు ఆయన్ని కోరారు. గవర్నర్‌ను కలిసిన వాళ్లలో టీడీపీ నుంచి అచ్చెన్నాయుడు, జనసేన నుంచి నాదెండ్ల, బీజేపీ నుంచి పురందేశ్వరి ఉన్నారు.

గాంధీ భవన్ ముందు ఏఈఈ విద్యార్థులు ఆందోళనలు

టి మీడియా, జూన్ 11,హైదరాబాద్:

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సెలెక్టెడ్ అభ్యర్థులు తమకు వెంటనే అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలంటూ గాంధీ భవన్ ముందు ఆందోళనకు దిగారు. మంగళవారం ఉదయం 'హలో నిరుద్యోగి-చలో గాంధీ భవన్' పేరుతో అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి మోకాళ్ళపై కూర్చొని తమ నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ..1540 మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యి 9 నెలలు గడుస్తున్నా పోస్టింగ్‌లు ఇవ్వడం లేదని మండిపడ్డారు. గతంలో పేపర్ లీకేజీ కారణంగా తాము ఏఈఈ ఫలితాలు జాప్యం జరగడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డామని తెలిపారు. టీఎస్పీఎస్సీ అధికారులు వెరిఫికేషన్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని తమకు నియామక పత్రాల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వాలనీ, అంతవరకు ఆందోళనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

హత్య కేసులో కన్నడ హీరో అరెస్ట్

టి మీడియా, జూన్ 11,బెంగళూరు:

ఒక హత్యకేసులో కన్నడ సినీ హీరో దర్శన్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ ఉదయం మైసూరులోని ఫాం హౌస్ నుండి దర్శన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు. ఆయనతో పాటు మరో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నామని, రెండు రోజుల క్రితం హత్య కేసు నమోదైందని పోలీసులు పేర్కొన్నారు. దర్శన్‌ను కస్టడీలోకి తీసుకున్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) నిర్ధారించారు.ఈ అరెస్టుపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 8న రేణుకాస్వామి హత్యకు గురయ్యారు. ఆ మరుసటి రోజు కామాక్షిపాళ్యం సమీపంలోని ఒక కాలువలో మృతదేహం కనిపించింది. మృతుడిది చిత్రదుర్గమని, ఫార్మసీ కంపెనీలో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కేసులో దర్శన్‌పై ఆరోపణలు వచ్చాయి. హీరో దర్శన్ సూచనతోనే హత్య చేసినట్లు నిందితులు అంగీకరించారు. దీంతో దర్శన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. దర్శన్‌కు సన్నిహితురాలైన మరో నటికి రేణుకా స్వామి అసభ్యకరమైన సందేశాలు పంపినట్లు పోలీసులు తెలిపారు.

సైబర్ నేరస్తుల చేతిలో బ్యాంక్ మేనేజర్ బలి

టి మీడియా, జూన్ 11,నాగర్ కర్నూల్ :

సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించి, మోసపోకుండా చూడాల్సిన ఓ బ్యాంకు మేనేజరే వారి చేతిలో బలయ్యాడు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తన ఫోన్‌కు వచ్చిన మేసేజ్‌ను క్లిక్ చేసిన మేనేజర్‌కు సైబర్ నేరగాళ్లు న్యూడ్ ఫొటోస్ షేర్ చేస్తామంటూ బెదిరింపులకు గురి చేయడంతో మేనేజర్ రూ.లక్ష 56 వేలు వారి ఖాతాలో జమ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్ ఫోన్‌కి వారం రోజుల క్రితం మెసేజ్ రూపం ఒక లింక్ వచ్చింది. వెంటనే ఆ లింక్ ఓపెన్ చేయడంతో ఫోన్ హాక్ చేశారు. సైబర్ నేరగాళ్ళు తన వాట్సాప్ డిపిని న్యూడ్ ఫోటోగా చిత్రీకరించి బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారు. మొదట్లో వాళ్లు అడిగినట్టు డబ్బులు ఇచ్చాడు. వాళ్ళ వికృత చేష్టలకు భయపడి రూ. లక్షా 56 వేల రూపాయలు ఇచ్చినా వదలలేదు. బ్యాంకు మేనేజర్ కాంటాక్ట్స్‌లో ఉన్న 300 మందికి న్యూడ్ ఫోటోలను పంపి ఇంకా ఎక్కువ డబ్బులు కావాలని డిమాండ్ చేశారు. దింతో మోసపోయానని గ్రహించిన బ్యాంకు మేనేజర్ చేసేదేమీ లేక తీవ్ర ఆవేదనతో నాగర్ కర్నూల్ సైబర్ క్రైమ్ పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేశాడు.

24 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- ఆరోజే లోక్‌సభ స్పీకర్ ఎన్నిక!

టి మీడియా, జూన్ 11,న్యూఢిల్లీ :

కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. మోదీ 3.0 కేబినెట్ కూర్పు కూడా పూర్తైంది. మొత్తం 71 మంది ఎంపీలకు మంత్రులుగా అవకాశం దక్కింది. వీరందరికీ శాఖలు కూడా కేటాయించడంతో ఇవాళ బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కేంద్రం పార్లమెంట్ సమావేశాలకు పిలుపునిచ్చింది. ఈ సమావేశాల్లో లోక్‌సభ స్పీకర్ ఎన్నిక, కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు మంగళవారం తెలిపాయి.ఎనిమిది రోజులపాటు ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నట్లు వెల్లడించాయి. ఇందులో భాగంగా జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. జూన్ 24, 25 తేదీల్లో కొత్త పార్లమెంట్ సభ్యులు ప్రమాణం స్వీకారం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి.

జమ్ములమ్మ దేవత దర్శనం చేసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

టీ మీడియా , జూన్ 11, వనపర్తి బ్యూరో :

మృగశిర కార్తి సందర్భంగా జమ్ములమ్మ దేవత దర్శనం చేసుకున్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి. జమ్ములమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిరంజన్ రెడ్డి జమ్ములమ్మ దేవత దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ వారు నిరంజన్ రెడ్డినీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం గతములో 5లక్షల రూపాయలు మంజూరు చేశామని నా శక్తి మేరకు ఈ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. అక్కడ వచ్చిన భక్తులను ఆప్యాయంగా పలకరించి అక్కడి సౌకర్యాలు గూర్చి అడిగితెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్, రమేష్ గౌడ్,విజయ్ కుమార్, జాతృ నాయక్,ఉంగ్లమ్. తిరుమల్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి,మురళీ సాగర్ , సూర్యాపంశం.గిరి,స్థానిక నాయకులు యుగంధర్ రెడ్డి,చెన్నారెడ్డి, రంగన్న, రాములు, ఉందేకోటి.అంజి, ప్యాటా.తిరుపతయ్య, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలింగ్‌పై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ

టి మీడియా, జూన్ 11,న్యూఢిల్లీ :

ఎంబిబిఎస్, బిడిఎస్‌తో పాటు ఇతర కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే కౌన్సిలింగ్ ప్రక్రియపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు మంగళవారం నిరాకరించింది. నీట్ పరీక్షలో అక్రమాలపై ప్రతిస్పందన తెలియజేయాల్సిందిగా జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాలతో కూడిన వెకేషన్ బెంచ్ నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ)ని ఆదేశించింది.నీట్ ప్రశ్నాపత్రం లీక్, ఇతర అక్రమాల కారణంగా మరోసారి నీట్ -యుజి పరీక్ష నిర్వహించాలంటూ దాఖలైన పిటిషన్‌లపై నేడు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. నీట్ ప్రశ్నాపత్రం లీక్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు)ని ఉల్లంఘిస్తోందని, న్యాయమైన పద్ధతిలో పరీక్షను రాసిన విద్యార్థుల కన్నా కొంతమంది అభ్యర్థులకు ప్రయోజనం కల్పించిందని పిటిషన్ పేర్కొంది. పెండింగ్‌లో ఉన్న పిటిషన్‌తో పాటు శివంగి మిశ్రా, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్‌ను ట్యాగ్ చేసిన సుప్రీంకోర్టు.. ఈలోపు ఎన్‌టిఎ ప్రతిస్పందనను దాఖలు చేయాలని ఆదేశించింది.మే 5న నీట్-యుజి పరీక్ష నిర్వహించగా, జూన్ 14న ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఎన్‌టిఎ ప్రకటించింది. అయితే పది రోజుల ముందుగానే ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజునే నీట్ ఫలితాలను విడుదల చేసింది.

చిరు వ్యాపారస్తులు భీమా సౌకర్యం కలిగి వుండాలి

- అధైర్యపడవద్దు అండగా ఉంటాం - మాజీమంత్రి

టీ మీడియా, జూన్ 11, వనపర్తి బ్యూరో :

మాతాశిశు సంరక్షణ హాస్పిటల్ ముందు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకురాలు కొమ్ము.లక్ష్మి చిరు వ్యాపారం ఏర్పాటు చేసుకొని జీవనాధారం కొనసాగిస్తుంది. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమయి నష్టం వాటిల్లిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని కొమ్ము.లక్ష్మికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పట్టణములో చిరు వ్యాపారస్తులు ఖచ్చితంగా భీమా సౌకర్యం కలిగి వుండాలని సూచించారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్,రమేష్ గౌడ్,విజయ్ కుమార్, నందిమల్ల.అశోక్, తిరుమాల్, గంధం.పరంజ్యోతి నీలస్వామీ, సూర్యపంశం.గిరి,మురళీ సాగర్,స్టార్.రహీమ్,ఎం.బాలరాజు నాయకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ కోసం తహశీల్దార్ వినతి

టీ మీడియా,జూన్ 11,గోదావరిఖని :

రామగుండం మండల పరిధిలోని 660 మంది డ్రా పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక కాబడిన లబ్ధిదారులమైన మాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి పట్టాలు పంపిణీ చేయగలరని అభ్యర్థిస్తూ మంగళవారం రామగుండం మండల తహశీల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన రామగుండం తహశీల్దార్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులతో భాగంగా రోడ్లు, డ్రైనీజీ,మంచి నీటి సౌకర్యం,విద్యుత్ మరమ్మత్తులు కొన్ని మిగిలి ఉన్న పనులను అతిత్వరలో పూర్తి చేసి డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు.660 మంది లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో సహా సుమారుగా 1400 మంది రామగుండం మండల తహశీల్దార్ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

చరవాణి సమాచారంకు స్పందన

టీ మీడియా, జూన్ 11, ధర్మారం:

మండలం చామనపల్లి గ్రామానికి చెందిన మాటేటి భాగ్యలక్ష్మి కి ఇటీవల అనారోగ్య సమస్య వల్ల హైదరాబాద్ లొని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు, హాస్పటల్ ట్రీట్మెంట్ ఖర్చులకీ డబ్బులు సరిపోక పోవడం వల్ల భాగ్యలక్ష్మి బంధువులు చరవాణి ద్వారా దామోదర్ యాదవ్ కి తెలుపగా,వెంటనే స్పందించి తాత్కాలికంగా వైద్య ఖర్చులకోసం10,000 వేల రూపాయలు ఫౌండేషన్ నుండి భర్త మాటేటి స్వామికి, ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో అందజేశారు. తదానంతరం మాటేటి స్వామి కోలుముల దామోదర్ కు ఇంచార్జ్ నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

బోరు మోటర్ వేయించి, మోటారు కూడా బహుకరణ

టీ మీడియా, జూన్ 11, ఆత్మకూరు :

మండల కేంద్రంలో గుంటి పల్లి గ్రామంలో గ్రామస్తుల విన్నపం మేరకు లింగమయ్య గుడి దగ్గర 30 వేల రూపాయల తో బోరు మోటర్ వేయించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గుంటి పల్లి గ్రామంలో నీటి సమస్య ఉన్నందున గ్రామస్తులు అంతా కలిసి లక్ష్మి కాంత్ రెడ్డి వద్దకు వెళ్లి సమస్యను వివరించడంతో బోర్ మోటర్ ని ఇప్పించి లింగమయ్య జాతర సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించి బోరును ప్రారంభించారు. భాజపా నాయకులు ఏదుల రాజు,ఎల్లన్న రవి, భాస్కర్,మండ్ల సూరి, శ్యామ్,రాము,మధు రవి, సురేందర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పునఃప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

టీ మీడియా, జూన్ 11, వనపర్తి బ్యూరో :
పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. పాఠశాలలు వేసవి సెలవు అనంతరం ఈ విద్యా సంవత్సరంలో బుధవారం నుండి పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రేపటి పాఠశాలల పునఃప్రారంభం ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలల అలంకరణతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాలకు వెలుచున్న సందర్భంగా పిల్లలకు ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చే విధంగా పాలన అందించాలి

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

టీ మీడియా, జూన్ 11, వనపర్తి బ్యూరో :
ప్రజలు మెచ్చే విధంగా, పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వీపంగండ్ల, చిన్నంబావీ, పానగల్ మండలాలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై మంగళవారం వనపర్తి జిల్లా ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అందుకు ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.
ముందుగా వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష నిర్వహించారు.
ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన తాగు నీరు, పరిశుభ్రత, వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని తెలిపారు. పరిశుభ్రమైన తాగు నీటిని అన్ని కుటుంబాలకు సమానంగా అందించే విధంగా ఆర్.డబ్లు.ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన నిధులను ఆయా గ్రామ పంచాయతీలకు ప్రతులు పంపించి పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలనిఆదేశించారు.వనపర్తి జిల్లాలోనీ అన్ని పాఠశాలలకు బాల బాలికలకు అవసరమైన మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ సౌకర్యం తో ఏర్పాటు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఫలితాలలో ప్రథమ స్థానాలలో నిలిచిన గాంధీ పార్క్ విద్యార్థులు

టీ మీడియా, జూన్ 11, గోదావరిఖని ప్రతినిధి:
అంతర్గాం మండలం లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో స్థానిక గాంధీ నగర్ లోని గాంధీ పార్క్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తొలి మూడు స్థానాలతో పాటు అత్యధిక సీట్లు కైవసం చేసుకున్నారు. పాఠశాల విద్యార్థిని టి.లిల్లీ 86 మార్కులతో ప్రథమ స్థానం, 84 మార్కులతో కే.రాహుల్ ద్వితీయ స్థానం, 77 మార్కులతో టి.లాస్య సుగుణ తృతీయ స్థానం సాధించడంతోపాటు పాఠశాల నుండి మొత్తం 21 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి ఏ.రాజయ్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్.ఇజ్రాయిల్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మూడెత్తుల లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు చెరుకూరి స్వరూప్ చంద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

శిష్యుడి బాగోగులు కూడా చూసుకుంటున్న గురువు

- రు.10వేలు ఆర్థిక సాయం

టీ మీడియా, జూన్ 11, ఆత్మకూరు :
మండలం నివాసం ఉంటున్న ప్రదీప్ కు చిన్నతనంలో కరాటే నేర్పించిన గురువు ఎం.డి రహమతుల్లా. గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న అతని శిష్యునికి,గత వారం ఆయాసం, కాల వాపులు పెరిగి పోవటంతో హాస్పిటల్ కి వెళ్లాల్సిన పరిస్థితుల్లో, గురువు రహమతుల్లా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 10.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గతంలో కూడా ప్రదీప్ చిన్న కూతురు అయినా అనన్యకు గుండె సమస్య ఉన్న పరిస్థితుల్లో ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం పదివేల ఆర్థిక సాయం కూడా అందించారు. ఇలా ప్రదీప్ కు ప్రతి సమస్యలోనూ తాను ఉన్నానంటూ, ఆపదలో అడుగడుగునా తోడంటూ,గురువు అన్న పదానికి వన్నె తెచ్చిన గురువు.

ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

టీ మీడియా, జూన్ 11, అమరచింత ప్రతినిధి :
ఆత్మకూర్ మండలం గుంటిపల్లి గ్రామంలో లింగమయ్య పండుగ సందర్భంగా లింగమయ్య గుడి దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఎదుల రాజు , మండల ప్రధాన కార్యదర్శి ఎల్లన్న , బూత్ అధ్యక్షుడు రవి , భాస్కర్ , ఉషన్న , మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు , ఆత్మకూర్ టౌన్ ప్రధాన కార్యదర్శి సురేష్ , చందు , శ్యామ్ , రవి , రాము , మధు , రవి , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి , నరేష్ శెట్టి , సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుప్పకూలిన విమానం

- మలావి దేశ ఉపాధ్యక్షుడితో సహా 10మంది దుర్మరణం

టీ మీడియా , జూన్ 11,తూర్పు ఆఫ్రికా :
లోని మలావి ఓ విమానం కుప్ప కూలింది. మలావి రక్షణ శాఖకు చెందిన ఈ విమానంలో ఆ దేశ ఉపాధ్యక్షుడు సౌలోస్ క్లాస్ చిలిమా తో పాటు మరో తొమ్మిది మంది కూడా దుర్మరణం పాలయ్యారు.. ఈ విమానం స్థానిక కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 9.17 గంటలకు షెడ్యూల్ ప్రకారం గమ్యస్థానానికి చేరుకోవాల్సి వుంది. ఆ విమానం ఉదం 10.02 గంటల వరకు కూడా ల్యాండింగ్ కాలేదు. పైగా, రాడార్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో ఆ విమానం అదృశ్యమైనట్లు అధ్యక్ష కార్యాలయం పేర్కొంది. రాజధాని నగరం లిలాంగ్వే నుంచి బయలుదేరిన ఈ విమానం రాడార్‌తో విమానానికి సంబంధాలు తెగిపోయాయని, కాంటాక్టు కోసం ఏవియేషన్ అధికారులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని మలావి అధ్యక్ష, కేబినెట్ కార్యాలయం ఒక ప్రకటనలో వివరించాయి., విమానం కోసం అన్వేషణ కొనసాగించిన సెర్చ్, రెస్క్యూ ఆపరేషన్ బృందాలు నేటి ఉదయం విమాన శిధిలాలను కనుగొన్నారు.. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణించిన దేశ ఉపాధ్యక్షుడు సౌలోస్ క్లాస్ చిలిమా , చిలిమా భార్య మేరీ, యునైటెడ్ ట్రాన్స్ ఫర్మేషన్ మూవ్మెంట్ (యూటీఎం) పార్టీకి చెందిన అయిదుగురు, మరో ముగ్గురు అధికారులు మరణించారు..

45వ డివిజన్లో బడిబాట కార్యక్రమం

టీ మీడియా, జూన్ 11, గోదావరిఖని ప్రతినిధి:
రామగుండం కార్పొరేషన్ పరిధి 45వ డివిజన్ అంగన్వాడి సిబ్బంది ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజల పిల్లల భవిష్యత్తు కోసం అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారంతో పాటు, మెరుగైన విద్య బోధనతో పాటు పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తు గ్రంధాన్ని సందర్భంగా తెలిపారు. ప్రజల భవిష్యత్తు కొరకు తెలంగాణ ప్రభుత్వం అలాగే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శ్రీదేవి ,స్వర్ణలత ,సునీత ,శైలజ, శ్రీలత, ఆయా, భూలక్ష్మి, డివిజన్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి, మైనార్టీ గులాం ముస్తఫా, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ శాసనసభాపక్ష నేతగా చంద్రబాబు

టి మీడియా, జూన్ 11, విజయవాడ:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. విజయవాడలోని ఏ-కన్వెన్షన్ వేదికగా ఇవాళ జరుగుతోన్న కూటమి శాసనసభాపక్ష సమావేశం కాసేపటి క్రితం ప్రారంభమైంది. ముందుగా కూటమి మూడు పార్టీ అధినేతలైన చంద్రబాబు, పవన్, పురందేశ్వరి, ఎమ్మెల్యేలు అంతా వేదికపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ శాసనసభాపక్ష నేతగా చంద్రబాబు పేరును ఆ పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రతిపాదిం చారు.దీంతో టీడీపీ ఎమ్మెల్యేలంతా తమ నాయకుడు చంద్రబాబేనని ముక్తకంఠంతో బలపరిచారు. అదేవిధంగా కూటమి తరఫున సీఎంగా చంద్రబాబు పేరును జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ ప్రతిపాదించ గా రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, కూటమి ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇక ఏకగ్రీవ తీర్మానాన్ని కూటమి నేతలు సంయుక్తంగా గవర్నర్‌కు పంపనున్నారు.

దేశాన్ని కుదిపేస్తున్న అజ్మీర్ లైంగిక దాడి కేసు..

-వెలుగులోకి వస్తున్న సంచలనాలు..!

టీ మీడియా, జూన్ 11,అజ్మీర్:దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న అజ్మీర్ గ్యాంగ్ లైంగిక దాడి కేసులో అనేక సంచలన విషయాలు బయటపడుతున్నాయి. రాజస్థాన్‌లోని అజ్మీర్ జిల్లాలో చోటుచేసుకున్న సామూహిక అత్యాచార ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇంస్టాగ్రామ్ ద్వారా బాధితురాలికి ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టిన నిందితులు లోబర్చుకుంటున్నారు. అమ్మాయిల ఫోటోలను మార్చేసి, బెదిరించి డబ్బులు వసూలు చేసి మళ్లీ సామూహికంగా లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై అజ్మీర్ లో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి.సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ట్రాప్ చేసి వారి ఫోటోలను మార్పింగ్ చేయడం నిందితులు చేసే మొదటి పని. మార్ఫ్ చేసిన అశ్లీల ఫోటోలను అమ్మాయిలకు పంపించి డబ్బులు డిమాండ్ చేస్తారు. ఆ డబ్బులు కాష్ పేమెంట్ రూపంలోనే చేయాలని బాధితులను ఒప్పిస్తారు. ఈ నెపంతో బాధితురాలిని అక్కడికి రప్పించుకుని ఆమెపై సామూహికంగా అత్యాచారానికి పాల్పడతున్నారు దుండగులు. ఈ దుర్మార్గాన్ని వీడియో చిత్రీకరించి పదే పదే బాధితురాలిని బ్లాక్ మెయిల్ చేస్తూ, ఆమె దగ్గరి నుండి డబ్బులు డిమాండ్ చేస్తారు. ఇది అజ్మీర్ గ్యాంగ్ కథ..!వీరంతా ముఖ్యంగా కోచింగ్ సెంటర్లు కాలేజీలకు వెళ్లే అమ్మాయిలను ట్రాప్ చేసే పనిలో ఉంటారని పోలీసులు దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలోనే ఇంటర్ చదువుతున్న ఒక యువతి కోచింగ్ సెంటర్‌లో చేరింది. యువతికి మరో స్నేహితురాలు పరిచయమైంది. పరిచయమైన సదరు యువతి ఇర్ఫాన్ అనే పేరుతో ఉన్న ఇంస్టాగ్రామ్ ఐడిని ఫ్రెండ్ రిక్వెస్ట్ ద్వారా యాక్సెప్ట్ చేయాలని బాధితురాలికి చెప్పింది. అసలు విషయం తెలియని బాధితురాలు తన స్నేహితురాలు చెప్పిన విధంగానే ఇంస్టాగ్రామ్‌లో ఇర్ఫాన్ అనే పేరుతో ఉన్న ఐడిని ఫ్రెండ్ రిక్వెస్ట్ గా యాక్సెప్ట్ చేసింది. అంతే..! అప్పటినుండి యువతి ఫోటోలు డౌన్‌లోడ్ చేసుకున్న నిందితులు వాటిని మార్పింగ్ చేయడం మొదలుపెట్టాడు. మార్పింగ్ చేసిన ఫోటోలను తిరిగి ఆ యువతి ఇంస్టాగ్రామ్‌కు పంపించాడు. తాను కోరినంత డబ్బులు ఇవ్వకుంటే వీటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని యువతిని బెదిరించాడు.

రవితేజ 75వ సినిమా ప్రారంభం.. సంక్రాంతికి రిలీజ్

టీ మీడియా, జూన్ 11, హైదరాబాద్ : రవితేజ – శ్రీలీల కాంబినేషన్ లో వచ్చిన 'ధమాకా' ఒక రేంజ్ లో వసూళ్ల సందడి చేసింది. రవితేజ అభిమానులను హుషారెత్తించింది. మళ్లీ రవితేజ నుంచి అలాంటి సినిమా వస్తే బాగుంటుంది .. మళ్లీ రవితేజ – శ్రీలీల కలిసి కనిపిస్తే కనువిందుగా ఉంటుందని అంతా అనుకున్నారు. అలా అనుకున్నవారి ముచ్చట దాదాపు తీరిపోయినట్టే అనుకోవాలి. ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఒక సినిమా సెట్స్ పైకి వెళ్లింది. ఈ రోజునే ఈ సినిమా పూజా కార్యక్రమాలను జరుపుకుంది. రెగ్యులర్ షుటింగును కూడా మొదలెట్టేసింది. కెరియర్ పరంగా రవితేజకి ఇది 75వ సినిమా. సితార నాగవంశీ – సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో దర్శకుడిగా భాను భోగవరపు పరిచయమవుతున్నాడు. మాస్ యాక్షన్ జోనర్లో ఈ సినిమా రూపొందనుంది. కంటెంట్ కి ఇచ్చిన కామెడీ టచ్ కూడా గట్టిగానే ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం ఇతర తారాగణం ఎంపిక ప్రక్రియ కూడా నడుస్తుందని చెబుతున్నారు. భీమ్స్ సంగీతాన్ని సమకూర్చుతున్న ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

ఆస్తి కోసం ఆగిపోయిన అంత్యక్రియలు

మూడు రోజులుగా మార్చురీలోనే మృతదేహం

టీ మీడియా, జూన్ 11, చౌటుప్పల్ :మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్నాయి. మనిషి అంతిమ సంస్కారాలకు కూడా ఆస్తి గోడవలే అడ్డుగోడలుగా మారుతున్నాయి. ఆస్తులు, కేసులతో చివరికి రక్త సంబంధాలు కూడా చిద్రమవుతున్నాయి. తండ్రి ఆస్తి కోసం కోర్టుకెక్కిన ఇద్దరు చెల్లెళ్లు, ఆ కేసును ఉపసంహరించుకుంటేనే అంత్యక్రియలు నిర్వహిస్తామని భార్య భీష్మించుకుంది. దీంతో మూడు రోజులుగా మృతదేహం మార్చురీలోనే మగ్గుతోంది.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి చెందిన చీరిక హనుమంతరెడ్డి(48) హైదరాబాద్‌లో ప్రైవేటు బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. హనుమంతరెడ్డి తండ్రి నర్సిరెడ్డి పోస్ట్‌మాస్టర్‌గా ఉద్యోగ విరమణ చేసిన నర్సిరెడ్డి.. మూడేళ్ల క్రితం సూసైడ్ చేసుకున్నారు. నర్సిరెడ్డి పేరిట 7.24 ఎకరాల భూమి ఉంది. తండ్రి నర్సిరెడ్డి ఆస్తిలో తమకూ వాటా కావాలని హనుమంత రెడ్డి తోబుట్టువులైన ఇద్దరు చెల్లెళ్లు కోర్టుకెక్కారు. మరోవైపు తమ్ముడు కరుణాకర్‌రెడ్డితోనూ హనుమంతరెడ్డికి ఆస్తి తగాదాలున్నాయి. ఈ నేపథ్యంలో కొద్ది రోజులుగా ఇద్దరు చెల్లెళ్ళు, సోదరుడితో హనుమంత రెడ్డికి ఆస్తి తగాదాలు ఎక్కువయ్యాయి. దీంతో తీవ్ర మానసిక వేదనకు గురైన హనుమంత రెడ్డి స్వగ్రామం పంతంగికి వచ్చి సెల్ఫీ వీడియో తీసుకుని, ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అయితే, తన భర్త మృతికి ఆడపడుచులు, మరిదే కారణమని హనుమంతరెడ్డి భార్య స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసు కేసుతో భయపడిన ఇద్దరు చెల్లెళ్లు, తమ్ముడు కరుణకర్ రెడ్డి.. కేసును ఉపసంహరించుకోవాలని బంధువులు, గ్రామ పెద్దల ద్వారా హనుమంతరెడ్డి భార్య స్వప్నపై ఒత్తిడి తెచ్చారు. ఆస్తి విషయమై కోర్టులో ఉన్న కేసును ఉపసంహరించుకుంటేనే.. పోలీస్ కేసు ఉపసంహరించుకుని అంత్యక్రియలు నిర్వహిస్తామని హనుమంతరెడ్డి భార్య స్వప్న, ఆమె బంధువులు మొండికేశారు. దీంతో మూడు రోజులుగా హనుమంత రెడ్డి మృతదేహం చౌటుప్పల్ మార్చురీలో మగ్గుతోంది. కోర్టు కేసు ఉపసంహరణకు సోదరుడు, చెల్లెళ్లతో బంధువులు చర్చిస్తున్నారు. కోర్టు సమయంలోపు ఒప్పించి, కేసు ఉపసంహరించుకున్న తర్వాత అంత్యక్రియలు నిర్వహించేందుకు బంధువులు ఏర్పాట్లు చేస్తున్నారు.

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in